మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

సోమవారం MONDAY 2.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 89 ‖ వెల (Price) రూ.6.50


సోమవారం, సూర్యోదయం: 6-02, సూర్యాస్తమయం: 6-29. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం తిథి: అమావాస్య పూర్తి. నక్షత్రం: మఖ రాత్రి 12-21 వరకు. వర్జ్యం: ఉదయం 11-05 నుంచి పగలు 12-51 వరకు. రాహుకాలం: ఉదయం 7-36 నుంచి ఉదయం 9-09 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-40 నుంచి పగలు 1-29 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 1-09 నుంచి పగలు 3-58 వరకు. అమృతకాలం: రాత్రి 9-40 నుంచి రాత్రి 11-27 వరకు.



సూర్యాపేట జిల్లా అర్వపల్లి కేజీబీవీ నుంచి విద్యార్థులను బయటికి తీసుకొస్తున్న అధికారులు



మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలంలో ఓ వృద్ధురాలిని తరలిస్తున్న దృశ్యం



వరద నీటిలోచిక్కుకుపోయిన ఖమ్మం ప్రధాన రహదారి, పలు కాలనీలు

## జన జీవనంపై..

# జలఖడ్గం

### రికార్డు వర్షాలతో అల్లకల్లోలం

## విరుచుకుపడిన వాన.. ముంచెత్తిన వరద.. రాష్ట్రమంతా అతలాకుతలం

## జల విలయంతో ఖమ్మం విలవిల.. సహాయ చర్యల్లో సర్కారు తాత్సారం





ఖమ్మంలో ఆదివారం రాస్తారోకో చేస్తున్న వరదముంపు బాధితులు.. సాయంత్రం పరామర్శకు వచ్చిన తుమ్మలను నిలదీస్తున్న ప్రజలు

- జల దిగ్బంధంలో పల్లెలు, కాలనీలు.. ఇండ్లలోకి నీళ్లు
- చెరువులకు గండ్లు.. నీటమునిగిన పంట పొలాలు
- మున్నేరు మహోగ్రరూపం.. ముంపులో పరీవాహకం
- ఆకేరు వరద ఉధృతికి నీట మునిగిన రాకాసితండా
- ప్రభుత్వం హైఅలర్ట్.. కలెక్టరేట్లలో కంట్రోల్ రూములు
- సహాయ చర్యలపై సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్
- రాష్ట్రంలో వరద నష్టంపై ఫోన్ చేసిన ప్రధాని మోదీ
- మరో 24 గంటలు భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ జారీ

### నేడు విద్యాసంస్థలకు సెలవు

భారీ వర్షాలకు రాష్ట్రం అతలాకుతలమైంది. జనజీవనం అస్తవ్యస్తమైంది. వాగులు, చెరువులు పొంగిపొర్లడంతో ఊర్లు, కాలనీలు నీటమునిగాయి. రోడ్లు కోతకు గురవగా, రైల్వే ట్రాకులు కొట్టుకుపోయాయి.

రాష్ట్రమంతా వర్ష బీభత్సం నెలకొనగా.. ఖమ్మం జిల్లా మాత్రం జలవిలయంతో విలవిలలాడింది. ఇండ్లపైకి ఎక్కి ప్రజలు సహాయం కోసం అర్థించడం కనిపించింది. 2,500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు ప్రభుత్వం చెప్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో సహాయ చర్యల తీవ్రత అంతగా కనిపించలేదు. సర్కారు వైఫల్యంపై పలుచోట్ల ప్రజలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. › 2

## సీఎం డౌన్ డౌన్.. తుమ్మల గోబ్యాక్

- సర్కారు వైఫల్యంపై రోడ్డెక్కిన వరద బాధితులు
- నాడు గంటలోపే కేసీఆర్ హెలికాప్టర్ పంపిండు
- జిల్లాలో ముగ్గురు మంత్రులున్నరు.. ఏమైంది?
- ఉదయం నుంచి నీళ్లల్లో ఉన్నా పట్టించుకోరా?
- మంత్రులు రాజీనామా చేయాలి: ఖమ్మంవాసులు
- పరామర్శకు వచ్చిన మంత్రి తుమ్మల ఘెరావ్

**ఖమ్మంలో పలుచోట్ల వరద బాధితుల ధర్నాలు**

ఖమ్మం, సెప్టెంబర్ 1: 'సీఎం డౌన్‌డౌన్.. రేవంత్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి.. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు వెంటనే వారి పదవులకు రాజీనామాలు చేయాలి.. తుమ్మల నాగేశ్వరరావు ఎక్కడున్నా వెంటనే ఇక్కడికి రావాలి.. పొంగులేటీ.. అన్నా-అక్కా అంటూ తిరగావు కదా ఇప్పుడు ఎక్కడున్నవ్? వెంటనే ఇక్కడికి రావాలి' అంటూ ఖమ్మం నగర ప్రజలు ఆందోళన చేపట్టారు. ఆదివారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, ప్రకాశ్‌నగర్ వద్ద స్థానికులు, వరద › 3వ పేజీలో



మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో వరద ఉధృతికి కొట్టుకుపోయిన రైల్వే ట్రాక్



తండ్రి మోతీలాల్‌తో అశ్విని

## వరదలో కొట్టుకుపోయిన తండ్రీ కూతురు

- యువ శాస్త్రవేత్త అశ్విని మృతదేహం లభ్యం
- భారీ వర్షాలకు 13 మందికి పైగా దుర్మరణం
- ఇంకా ఆచూకీ దొరకని మరో 10 మంది
- వేలాది మూగజీవాలు మృత్యువాత › 3

## వరదల సమయంలో ప్రభుత్వం విఫలం



- ఖమ్మంలో దారుణమైన పరిస్థితులు
- ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నరు
- ముగ్గురు మంత్రులున్నా దండగ!
- సహాయచర్యల తీరుపై కేటీఆర్ ఫైర్ › 2

### 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

- మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి
- గాయపడిన వారికి 5 లక్షలు ఇవ్వాలి: హరీశ్
- వర్షాలపై సోయిలేదు.. ఢిల్లీకి చక్కర్లా?: సత్యవతి



## దుబాయ్ బాధితులకు మరో అవకాశం

- వీసా క్రమబద్ధీకరణకు చాన్స్
- ఫైన్ లేకుండా దేశం విడిచి వెళ్లొచ్చు
- యూఏఈ ప్రభుత్వం ప్రకటన › 10

## కేరళ కాంగ్రెస్‌లో క్యాస్టింగ్ కౌచ్!

- అధిష్ఠానంతో 'సన్నిహితం'గా ఉన్న వారికే పదవులు
- లేకపోతే వేధింపులు.. సీనియర్ మహిళా నేత తీవ్ర ఆరోపణలు
- పార్టీ నుంచి బహిష్కరణ › 10


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 65

| Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- |
| 99 | 175 |
| Retail Live Bird kg | Skin Less kg |
| 121 | 200 |

Conditions Apply.

Issued in the interest of consumers


## అధిష్ఠానానిది ఓ దారి

**ఢిల్లీ మాట.. రివర్స్ బాట**

# అనుములది మరో దారి

### కాంగ్రెస్ విధానాలకు భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ అడుగులు

- పార్టీ వైఖరికి భిన్నంగా సొంత నిర్ణయాలు
- అదానీతో ఒప్పందాల నుంచి బుల్డోజర్ రాజకీయం వరకు కొరుకుడుపడని చేష్టలు
- మద్యం పాలసీ కేసు కరెక్టే అన్నట్టు వ్యాఖ్యలు
- రేవంత్ తీరుపై కాంగ్రెస్ అధిష్ఠానం అసహనం
- అందుకే సీఎంతో మంత్రుల దూరం దూరం

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీలకు వ్యతిరేకంగా నడుచుకుంటున్నారని అధిష్ఠానం ఆగ్రహంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. అందుకే ఆయనకు ఢిల్లీ నుంచి అండదండలు అందడం లేదని సమాచారం. ఇందుకు అనేక ఉదాహరణలు కూడా ఉన్నాయి. అదానీతో చెట్టాపట్టాల్, ఢిల్లీ మద్యం విధానంపై కేంద్ర నాయకత్వానికి భిన్నమైన వ్యాఖ్యలు, సుప్రీంకోర్టుపై అనుచిత › 7వ పేజీలో

**● అదానీతో ఒప్పందాలు**


ఒకవైపు జాతీయస్థాయిలో అదానీపై పార్టీ యుద్ధం చేస్తుంటే కాంగ్రెస్ సీఎం అయ్యుండి రేవంత్ ఒప్పందాలు చేసుకోవడం ఢిల్లీకి మింగుపడడం లేదు

**● బడేభాయ్‌తో సఖ్యత!**

ప్రత్యర్థి మోదీని 'బడేభాయ్' అని పిలవడంతోపాటు అవసరానికి మించి సఖ్యత నెరపడం కూడా అధిష్ఠానాన్ని అసహనానికి గురిచేస్తున్నది.

**● న్యాయవ్యవస్థపై వ్యాఖ్యలు..**

న్యాయవ్యవస్థ నిర్ణయాలను రాజకీయంతో ముడిపెట్టి రేవంత్ తరుచూ చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ అధిష్ఠానానికి చిర్రెత్తిస్తున్నాయి.




**● బుల్డోజర్ రాజకీయం**

ఒకవైపు బుల్డోజర్‌రాజ్‌ను కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వమంతా తప్పుపడుతుంటే.. హైడ్రా పేరిట ఇక్కడ బుల్డోజర్‌ను సీఎం నడుపుతున్నారు.

**● మద్యం కేసు**

మద్యం కేసు తప్పని కాంగ్రెస్ చెప్తున్నది. ఈ విషయంలో కేజ్రీవాల్‌కు అండగా నిలబడుతున్నది, అదే కేసు ఒప్పన్నట్టుగా, కవితదే తప్పన్నట్టుగా రేవంత్ ఆరోపణలు చేస్తున్నారు.

## ఎత్తిపోతలు ఎత్తిపోవుడే?



- నిధులు విడుదల చేయని సర్కారు.. పూర్తికాని లిఫ్ట్ స్కీమ్‌ల ఒప్పందాలు
- పంప్‌హౌజ్‌లు నడపలేమంటున్న కాంట్రాక్టర్లు.. తలలు పట్టుకుంటున్న అధికారులు
- జీతాల కోసం రోడ్డెక్కుతున్న కార్మికులు .. రూ.40 కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు › 4



## 27 వేల మంది టెకీలపై వేటు

### ఈ ఏడాది ఇదే అత్యధికం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: సాంకేతిక రంగంలో ఉద్యోగాల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 44 కంపెనీలు ఆగస్టులో 27,065 మంది ఉద్యోగులను తొలగించాయి. జూలై నెలలో జరిగిన 9,051 ఉద్యోగాల తొలగింపుతో పోలిస్తే ఇది చాలా ఎక్కువని లేఆఫ్స్.ఎఫ్‌వైఐ పేర్కొంది. సుమారుగా 15 వేల మంది ఉద్యోగుల(15 శాతం సిబ్బంది) తొలగింపునకు ప్రణాళికలు రూపొందించామని టెక్ దిగ్గజం ఇంటెల్ కంపెనీ ఆగస్టు 1న ప్రకటించింది. ఈ ఏడాది రెండో విడత కోతల్లో భాగంగా సుమారు 5,900 మంది ఉద్యోగులను (7 శాతం సిబ్బంది) తొలగిస్తున్నట్టు సిస్కో సిస్టమ్స్ తెలిపింది. జర్మనీ చిప్ మేకర్ సంస్థ ఇన్ఫీయన్ 1400 సిబ్బందిని, ఐబీఎమ్ వెయ్యి మందిని, కెనడియన్ ఆన్‌లైన్ ఫుడ్ సర్వీస్ స్కిప్ ది డిషెసెస్ 800 మందిని తొలగిస్తున్నట్టు ప్రకటించాయి. సవాళ్లతో కూడిన ఆర్థిక పరిస్థితులను ఎదుర్కోవడానికి ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా కంపెనీలు ఉద్యోగాల్లో కోతలు విధిస్తున్నాయి.

## స్థానిక ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే!

- వచ్చే ఏడాది తొలి త్రైమాసికంలో ఎన్నికలు?
- రైతుభరోసా ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లే యోచన
- లేదంటే రైతుల ఆగ్రహం తప్పదని భయం
- క్షేత్రస్థాయి నుంచి ప్రతికూలంగా నివేదికలు

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో లేనట్టేనని అధికార పార్టీ వర్గాలు చెప్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రస్తుతం రైతులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ఈ సమయంలో ఎన్నికలకు వెళ్తే అంతే సంగతులని, రుణమాఫీ, రైతుభరోసా నిధులు జమ చేశాకే ఎన్నికలకు వెళ్లాలని పార్టీ సీనియర్లు, పలువురు ఎమ్మెల్యేలు సీఎంకు సూచించినట్టు తెలిసింది. వాస్తవంగా రైతు రుణమాఫీ మీద కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆశలు, నమ్మకం పెట్టుకున్నది. దీనికి విపరీతమైన ప్రచారం చేయడంతోపాటు సంబరాలు కూడా నిర్వహించారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం సీన్ రివర్స్ అయింది. అరకొర రుణమాఫీపై రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నేతలను, అధికారులను నిలదీస్తున్నారు. నిరసనలు తెలుపుతున్నారు. ఒకే దఫాలో రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి 40 శాతం రైతులకు మాత్రమే మాఫీ చేశారని, మిగిలిన 60 శాతం మంది రైతుల › 7వ పేజీలో

## 42% కోటా ఇవ్వాల్సిందే

- ప్రభుత్వం బీసీ కులగణనను తక్షణమే చేపట్టాలి
- అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి › 7
- బీసీ నేత, రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య డిమాండ్
- ఆమరణ దీక్ష చేస్తున్న బీసీ నేతలకు పరామర్శ